సైబర్ మోసాలపై అప్రమత్తత అవసరం

- ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు
- పోలీస్ అకాడమీలో ప్రీ ప్రమోషనల్ శిక్షణ ప్రారంభం

శిక్షణలో మాట్లాడుతున్న ఆర్థికశాఖ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

హైదరాబాద్, ఫిబ్రవరి 11 (నమస్తే తెలంగాణ): పోలీసు సిబ్బంది ఆర్థిక ప్రణాళికలతో ముందుకు సాగాలని ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సూచించారు. రాజా బహద్దూర్ వెంకట రామారెడ్డి (ఆర్బీవీఆర్ఆర్) తెలంగాణ పోలీస్ అకాడమీ (టీజీపీఏ)లో మంగళ వారం ప్రీ ప్రమోషనల్ శిక్షణ కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదవీ విరమణ పొందిన తర్వాత వచ్చే డబ్బులను మంచి రాబడి వచ్చే రంగాల్లో పెట్టుబడి పెట్టాలని సూచించారు. సైబర్ మోసాల పట్ల అప్ర మత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఆర్బీ వీఆర్ఆర్, టీజీపీఏ డైరెక్టర్ అభిలాషా బిస్త్ మాట్లాడుతూ.. ఫిర్యాదుదారులు, బాధితుల పట్ల సానుభూతితో వ్యవహ రించాలని తెలిపారు.

కుప్పకూలిన నిర్మాణరంగం

మొదటిపేజీ తరువాయి...

అధికారిక లెక్కలను పరిశీలించినా నిర్మాణరంగం క్రమంగా కుదేలవుతున్నద నే సంకేతాలు స్పష్టమవుతున్నాయి. రియ ల్ఎస్టేట్, నిర్మాణ రంగాలంటేనే శివారు ప్రాంతాలు. అలాంటిది రెండేండ్లతో పోలి స్తే చుట్టూ మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో నిర్మాణ అనుమతుల్లో భారీ తగ్గు దల నమోదుకావడం క్షేత్రస్థాయి పరిస్థితికి అద్దం పడుతున్నది. 2019లో ఈ రెండు రంగాలు తారస్థాయికి చేరుకున్నాయి. ఆ తర్వాత అనూహ్యంగా కొవిడ్‌తో లావాదే వీలు, క్రయవిక్రయాలు కాస్త మందగిం చాయే కానీ భారీ తగ్గుదల నమోదు కాలే దు. అందుకే కొవిడ్ సమయంలో కేసీఆర్ ప్రభుత్వం నిర్మాణ రంగానికి లాక్‌డౌన్ నుంచి మినహాయింపు ఇవ్వాల్సి వచ్చిం ది. కొవిడ్ అనేది రెండు రంగా లకు ఒక స్పీడ్ బ్రేకర్‌గా మాత్ర మే మారింది. కానీ, దూకుడు ను తగ్గించలేకపోయింది. నగ రం చుట్టూ ఉన్న స్థానిక సంస్థల పరిధిలో 2021, 2022 సంవ త్సరాల్లో అనుమతుల సంఖ్య ను చూస్తే ఇదే విషయం అర్థమ వుతుంది. ప్రధానంగా 2021 నుంచి 2022కు అనుమతులు 22% మేర పెరిగాయి.

పడిపోతున్న అనుమతులు

రాష్ట్రంలో 2023 డిసెంబర్ లో కాంగ్రెస్ అధికారంలోకి వ చ్చింది. 2024 ఆదిలో రియల్ ఎస్టేట్-నిర్మాణ రంగాల్లో కొంత మేర స్తబ్ధత నెలకొన్నా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల నేపథ్యం లో మార్కెట్ ఇలాగే ఉంటుంద ని నిపుణులు సైతం అనుకున్నారు. పార్ల మెంటు ఎన్నికల తర్వాత హైదరాబాద్ రియల్ఎస్టేట్ నిర్మాణ రంగాలు ఊపందు కుంటాయని చెప్పారు. హైడ్రా దూకుడు గా నిర్మాణాల కూల్చివేత చేపట్టడంతో రేపో మాపో కోలుకుంటుందనుకున్న రియల్ ఎస్టేట్-నిర్మాణ రంగాల్లో అదే స్తబ్ధత కొనసాగడంతోపాటు తగ్గుదల మొ దలైంది. 2023తో పోలిస్తే 2024లో 16 స్థానిక సంస్థల పరిధిలో అనుమతులు ఏకంగా 36% తగ్గాయంటే పరిస్థితి ఎంత ఆందోళనకరంగా ఉన్నదో అర్థం చేసుకో వచ్చు. దాని ఫలితంగానే రియల్టర్లు, బిల్డర్లు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతు న్నారు. దాని పర్యవసానంగానే నిర్మాణ రంగంలో ఆత్మహత్యలు చోటుచేసుకో వడం దురదృష్టకరం.

మున్సిపాలిటీ	2022	2023	2024
ఆదిభట్ల	141	192	294
ఆమనగల్	68	70	65
బడంగ్‌పేట్	3,335	3,605	1,320
బండ్లగూడ జాగీర్	1,248	1,321	1,147
ఇబ్రహీంపట్నం	240	166	110
జల్‌పల్లి	97	166	116
కొత్తూరు	34	31	24
మణికొండ	86	843	263
మీర్‌పేట్	1,119	358	388
నార్సింగి	152	186	193
పెద్ద అంబర్‌పేట్	245	,097	790
షాద్‌నగర్	697	609	250
శంషాబాద్	24	74	43
శంకర్‌పల్లి	367	343	212
తుక్కుగూడ	168	112	114
తుర్కయాంజాల్	363	1,627	1,620

'ఇందిరమ్మ' గైడ్‌లైన్స్‌పై కాలయాపన

- నగరాలు, పట్టణాల్లో లక్షల దరఖాస్తులు పెండింగ్
- సొంత జాగాలు లేనివారు 90% పైనే

హైదరాబాద్, ఫిబ్రవరి 11 (నమస్తే తెలంగాణ): గ్రేటర్ హైదరాబాద్ సహా పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం ఇంతవరకు జారీ చేయలేదు. ఒక్కో నియోజ కవర్గంలో 3,500 చొప్పున ఇండ్లు నిర్మించా లని లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వానికి గ్రేటర్ హైదరాబాద్‌లోని 25 నియోజకవర్గాలతో పాటు గ్రేటర్ వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్ తదితర జిల్లాల్లోని 40 అర్బన్ నియోజకవర్గాల్లో పేదల నుంచి దాదాపు 82 లక్షల దరఖాస్తులు వచ్చాయి. మార్గదర్శకాలు లేకపోవడంతో వాటిని పెండింగ్‌లో పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. తొలి దశలో జాగా ఉన్న వారికే ఇల్లు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణ యించడంతో పట్టణ ప్రాంతాల్లోని పేదలు ఇంటిని పొందే అర్హత కోల్పోతున్నారు. మురి కివాడల్లో నివసిస్తున్న పేదల్లో ఎక్కువ శాతం మందికి సొంత జాగాలు లేవు. వారంతా అనా దిగా ప్రభుత్వ భూముల్లోనే గుడిసెలు, కచ్చా ఇండ్లు నిర్మించుకొని కాలం వెళ్లదీస్తున్నారు. చాలా కాలం నుంచి వారు అక్కడే ఉంటుండ డంతో కరెంట్, నల్లా కనెక్షన్లు మంజూర య్యాయి. కానీ, ఇండ్ల పట్టాలు గానీ, ఆయా జాగాలపై యాజమాన్య హక్కులు సూచించే ధ్రువపత్రాలు గానీ లేవు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దాదాపు 10 లక్షల మందిలో 90% మందికి సొంత జాగాలు లేవు. వరంగల్, కరీంనగర్, ఖమ్మం తదితర పట్టణాల్లో సైతం ఇంచుమించు ఇదే పరిస్థితి ఉన్నది. దీంతో వారంతా ఇందిరమ్మ ఇల్లు పొందే అర్హత కోల్పోయినట్టే.

పట్టణాల్లో రెండు విధాలుగా ఇండ్ల నిర్మాణం

ప్రభుత్వ జాగాల్లో అపార్ట్‌మెంట్లు నిర్మించి ఇవ్వ డం ఒక విధానమైతే, ప్రస్తుతం నివసిస్తున్న ప్రదేశం నుంచి పేదలను ఖాళీ చేయించి అదేచోట అపా ర్ట్‌మెంటు నిర్మించి అందరికీ కేటాయిం చడం మరో విధానం. గతంలో బీఆర్ ఎస్ ప్రభుత్వం జియాగూడ, సికింద్రా బాద్ ప్రాంతాల్లో ఈ విధంగానే అపార్ట్ మెంట్లు నిర్మించి లబ్ధిదారులకు అందిం చింది. ఇతర మురికివాడల్లో నివసిస్తు న్నవారికి ప్రభు త్వ జాగాలు ఉన్నచోట డబుల్ బెడ్రూ మ్ ఇండ్లను నిర్మించి ఇచ్చింది. ఇలా గ్రేటర్ హైదరాబాద్‌లోని లక్ష పేద కుటుంబాలకు ఇండ్లను సమ కూర్చింది. కానీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం జాగాలు లేవనే కారణంతో పట్టణ పేదలకు ఇండ్లను మంజూరు చేయకుండా, కాలయాపన చేయడం విమర్శలకు తావిస్తున్నది.

స్టేషన్ బెయిల్ ఇచ్చేందుకు 30 వేలు లంచం

ధారూరు, ఫిబ్రవరి 11 : లంచం తీసుకుంటూ వికారాబాద్ జిల్లా ధారూరు ఎస్సై మంగళవారం ఏసీబీకి చిక్కాడు. ధారూరు మండలం నాగ సముందర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి స్టేషన్ బెయిల్ ఇచ్చేందుకు ఎస్సై వేణుగోపాల్‌గౌడ్ తన ప్రైవేటు డ్రైవర్ బీరప్ప ద్వారా రూ.30 వేలు లంచం డిమాండ్ చేశాడు. బాధితుడు మంగళవారం రూ.30 వేలు లంచం ఇవ్వగా ఏసీబీ అధికారులు ఎస్సైని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

పరీక్షల తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

హైదరాబాద్, ఫిబ్రవరి 11 (నమస్తే తెలంగాణ): ఇంటర్, టెన్త్ పరీక్షలు ముగిసిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని సర్పంచుల సం ఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్‌తో కలిసి ఎలక్షన్ కమిషన్ సంయుక్త కార్య దర్శికి వినతిపత్రం అందజేశారు.

కుంభమేళాకు వెళ్లివస్తూ.. ఏడుగురు దుర్మరణం

మొదటిపేజీ తరువాయి...

బస్సు నుజ్జునుజ్జయ్యింది. ఏడు గురు అక్కడికక్కడే మరణించారు. బస్సులో ఇరుక్కుపోయిన మరో ఆరుగురిని స్థానికులు బయటకు తీసి జబల్‌పూర్ మెడికల్ కాలేజీకి తర లించి చికిత్స అందిస్తున్నారు. మినీ బస్సు వెనుక ఓ కారు కూడా ప్రమా దానికి గురైనప్పటికీ అందులో ఉన్న వారు సురక్షితంగా బయటపడినట్టు ఏఎస్పీ సూర్యకాంత్ శర్మ తెలిపారు.

నాచారంలో విషాదఛాయలు

ఈ ఘటన మృతులంతా నాచా రంలోని రాఘవేంద్రనగర్, కార్తి కేయ నగర్‌కు చెందినవారు. మంగ ళవారం తెల్లవారుజామునే బయ లుదేరుతామని కుటుంబసభ్యులకు చెప్పారు. ఉదయాన్నే ప్రమాదవార్త తెలియడంతో రోదనలు మిన్నం టాయి. మృతుల్లో నవీన్, బాలకృష్ణ, సంతోష్, శశికాంత్, రవి, ఆనంద్ ఉన్నట్టు గుర్తించారు. మృతదేహాల తరలింపునకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించినట్టు మధ్యప్రదేశ్ సీఎం మోహన్‌యాదవ్ తెలిపారు. ఈ ఘటనపై మాజీ మంత్రి హరీశ్‌రావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

ఎస్సీ వర్గీకరణలో లోపాలు

- కొన్ని కులాలకు తీవ్ర అన్యాయం
- లోపాలు సవరించి న్యాయం చేయాలి
- సీఎం రేవంత్‌రెడ్డికి మందకృష్ణ విజ్ఞప్తి

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వర్గీకరణపై చర్చిస్తున్న మంద కృష్ణమాదిగ

హైదరాబాద్, ఫిబ్రవరి 11 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్సీ వర్గీకరణను స్వాగతిస్తున్నామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డితో మంగళవారం ఆయన భేటీ అయ్యా రు. ఎస్సీ ఉపకులాల వర్గీకరణను చిత్తశుద్ధితో చేప ట్టినందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభు త్వానికి, సీఎంకు ఒక సోదరుడిగా అండగా ఉంటా నని హామీ ఇచ్చారు. వర్గీకరణలో పలు సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని కోరారు. దీనిపై సీఎం స్పందిస్తూ.. అసెంబ్లీలో చర్చించి, క్యాబినెట్ సబ్ కమిటీ, న్యాయ కమిషన్లను నియ మించి, నివేదికలపై క్యాబినెట్‌లో చర్చించి, అసెం బ్లీలో నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ఎలాంటి న్యాయపరమైన చిక్కులు లేకుండా చేశా మని తెలిపారు. లోపాలు, అభ్యంతరాలను క్యాబి నెట్ సబ్ కమిటీతోపాటు కమిషన్ దృష్టికి తీసుకె ళ్లాలని సూచించారు. సీఎం సూచనల మేరకు ఎస్సీ వర్గీకరణ సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమా ర్‌రెడ్డితో మందకృష్ణ చర్చించారు. అనంతరం మా ట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ, రిజర్వేషన్లలో కొన్ని లోపాలున్నాయని స్పష్టంచేశారు. కొన్ని కులాలకు అన్యాయం జరుగుతున్నదని పేర్కొన్నారు. ప్రధా నంగా వెనుకబడిన మాదిగ కులానికి అన్యాయం జరిగిందని తెలిపారు. 'గ్రూప్ బీ'కి కేటాయించిన రిజర్వేషన్లను 9 నుంచి 11 శాతానికి పెంచాలని కోరినట్టు వివరించారు. ఎక్కువ జనాభా ఉన్న నేత కానీలను మాలలున్న సీ గ్రూప్‌లో వేయడం వల్ల వారికి అన్యాయం జరిగే ప్రమాదం ఉన్నదని పేర్కొన్నారు. జనాభా తక్కువగా ఉన్న కొన్ని కులా లను మొదటి గ్రూప్‌లో చేర్చి ఒక శాతం రిజర్వే షన్ ఇచ్చారని, అదే సమయంలో ఎక్కువ మంది ఉన్న బేడ బుడగ జంగాలను అత్యధికంగా వెనుక బడిన ఏ గ్రూపులో వేశారని తెలిపారు. అన్నిరం గాల్లో అభివృద్ధి చెందిన మాలలకు జనాభా నిష్పత్తి కంటే ఎక్కువ శాతం రిజర్వేషన్లు కేటా యించారని మండిపడ్డారు. వీటితోపాటు పలు అంశాలను సీఎంతోపాటు ఎస్సీ వర్గీకరణ సబ్ కమిటీకి వివరించినట్టు చెప్పారు.

మహిళా పోలీసులు 4,782 మందే



హైదరాబాద్, ఫిబ్రవరి 11 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర పోలీస్‌శాఖలో అన్ని విభాగాల్లో మొత్తం 76,292 మంది అధికారులు, సిబ్బంది ఉండగా, వీరిలో మహిళా అధికారులు, సిబ్బంది 4,782 మంది మాత్రమే ఉన్నారు. వీరిలో ఎస్పీ నుంచి డీజీ స్థాయి వరకు 67 మంది, కానిస్టేబుల్ నుంచి డీఎస్పీ స్థాయి వరకు 3,642 మంది, ఏఆర్‌లో 1,073 మంది ఉన్నారు. మరో 868 మంది హోంగార్డులుగా ఉన్నారు. సమాచార హక్కు కింద అడిగిన ప్రశ్నకు పోలీస్‌శాఖ ఈ మేరకు లిఖితపూ ర్వక సమా ధానం ఇచ్చి నట్టు యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి ఒక ప్రకట నలో వెల్లడించారు.

ఎస్సార్ విజయకేతనం..

నాగసిద్ధార్థ, తేజస్ ఉద్భవ్‌రెడ్డి, రాజవర్షిత్‌రెడ్డి

హనుమకొండ చౌరస్తా, ఫిబ్ర వరి 11: జేఈఈ ఫలితాల్లో ఎస్సార్ విద్యాసంస్థల విద్యార్థులు విజయకే తనం ఎగురవేసినట్టు విద్యాసంస్థల చైర్మన్ వరదారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వల్లాల నాగసిద్దార్థ(ఫిజిక్స్‌లో 99.97 పర్సంటైల్) సాధించి ఎస్సార్ కీర్తిప్రతి ష్ఠను జాతీయస్థాయిలో నిలబెట్టినట్టు చెప్పారు. తాడిపర్తి తేజస్ ఉద్భవ్ రెడ్డి(99.83), మారం రాజవర్షిత్‌రెడ్డి (99.81), దిడ్డి ప్రజ్వల్‌కుమార్ (99. 77), యాద భరణిశంకర్ (99.77), చల్లా అన్సిక(99.66), మేడ కార్తీక్ (99.66), జోగు అభిరాం (99.60), కడారి సంజయ్ (99.58), చిన్ని కమ లావర్ధన్(99.58)తోపాటు మొత్తం 25 మంది విద్యార్థులు 99 పర్సంటైల్ సాధించినట్టు వివరించారు. విద్యార్థుల తోపాటు తల్లిదండ్రులు, అధ్యాపకులు, డైరెక్టర్లకు అభినందనలు తెలిపారు.

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ సత్యశారద

ఎయిర్‌పోర్ట్ సర్వేకు సహకరించాలి

రైతులతో కలెక్టర్ సత్యశారద

ఖిలావరంగల్, ఫిబ్రవరి 11: మామునూరు ఎయిర్‌పోర్ట్ సర్వేకు భూ యజ మానులు, రైతులు సహకరించాలని కలెక్టర్ సత్యశారద కోరారు. కలెక్టరేట్‌లో మంగళవారం ఆమె గుంటూరుపల్లి, బొల్లికుంట గ్రామాలకు చెందిన రైతులతో సమీక్షించారు. వరంగల్‌కు ఎయిర్‌పోర్ట్ రావడం వల్ల ఈ ప్రాంతం ఎంతో అభి వృద్ధి చెందుతుందన్నారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన నగరాల్లో వరం గల్‌కు కూడా ప్రత్యేక స్థానం ఉంటుందన్నారు. ఎయిర్‌పోర్ట్ సర్వేకు సంబంధిం చిన భూములకు హద్దులు నిర్ణయిస్తున్నామని, ఇందుకు రైతులు పూర్తిగా సహ కరించాలని కోరారు. రైతులు కోరిన విధంగా రోడ్డు కనెక్టివిటీకి ప్రతిపాదనలు తయారు చేయాలని ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశించారు. సమీక్షలో అదన పు కలెక్టర్ జీ సంధ్యారాణి, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, ఖిలావరంగల్ తహసీల్దార్ బండి నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ వరంగల్ టూర్ ఖరారు.. రద్దు

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 11: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ నగ రానికి ఆకస్మికంగా రానున్నట్లు షెడ్యూల్ ఖరారై, ఆ తర్వాత రద్దయ్యింది. మంగళవారం సాయంత్రం 5.30 గంటలకు హెలికాప్టర్‌లో హనుమకొండకు చేరుకొని ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొని, సుప్రభ హోటల్‌లో కాసేపు విశ్రాంతి తీసుకుని ముఖ్యనేతలతో సమావేశం, రాత్రి 7.30 గంటలకు వరంగల్ నుంచి చెన్నైకి రైలులో వెళ్లనున్నట్లు షెడ్యూల్ ఖరారైంది. దీంతో ఉదయం నుంచే భారీ బందోబస్తు కోసం పోలీసులు, స్థానిక మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మె ల్యేలు హడావుడిగా ఏర్పాట్లలో మునిగిపోయారు. కానీ మంగళవారం మధ్యాహ్నం 2గంటలకు రాహుల్‌గాంధీ వరంగల్ పర్యటన రద్దయినట్లు సమా చారం వచ్చింది. ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఎన్‌కౌంటర్ నేపథ్యంలో భద్రతాపరమైన కారణాలతో రాహుల్‌గాంధీ టూర్ రద్దయినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ అంశాలపై ప్రజల స్పందన తెలు సుకోవడంతోపాటు రైల్వే ప్రైవేటీకరణపై రైలు ప్రయాణికుల నుంచి అభిప్రా యాలను సేకరించాలని భావించారు. భద్రతాపరమైన ఇబ్బందుల కారణంగా చివరి క్షణంలో పర్యటన రద్దు కావడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

యువకుడి ఆత్మహత్య

కాశీబుగ్గ, ఫిబ్రవరి 11: మతిస్థిమితం లేని యువకుడు ఆత్మహత్య చేసు కున్న ఘటన వరంగల్ 14వ డివిజన్ ఎన్టీఆర్‌నగర్‌లో జరిగింది. ఎనుమాముల సీఐ ఆలె రాఘవేందర్ కథనం ప్రకారం.. ఎన్టీఆర్‌నగర్‌కు చెందిన చల్ల నవీన్ (24) ప్రైవేట్ జాబ్ మానేసి రెండు నెలలుగా ఇంట్లోనే ఉంటున్నాడు. అతడి మతిస్థిమితం సరిగా లేదు. సోమవారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమ యంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అతడి తండ్రి చల్ల రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

సీపీని కలిసిన ముగ్గురు ఏఎస్సైలు

సుబేదారి,ఫిబ్రవరి11: ఇటీవల పదోన్నతి పొందిన ముగ్గురు ఏఎస్సైలు సంప త్, యాదగిరి, విజయ్‌కుమార్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝాను మర్యా దపూర్వకంగా కలిశారు. మంగళవారం హనుమకొండలోని సీపీ కార్యాల యం లో సీపీని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మా ట్లాడుతూ పదోన్నతి మరింత బాధ్యతలను పెంచుతుందన్నారు. ప్రజలకు న్యాయం అందించడానికి కృషి చేయాలని సూచించారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 58 మందికి జరిమానా

సుబేదారి,ఫిబ్రవరి11: హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 58 మందికి రూ. 68,100 జరిమానా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సీతారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. డ్రైవింగ్ లైసె న్స్ లేకుండా వాహనాలు నడిపిన ఆరుగురికి జరిమానా విధించినట్లు చెప్పారు.

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు సహకరిస్తాం

- బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే
- రోటీ మేకింగ్ యూనిట్ తనిఖీ

మహిళా సంఘాల సభ్యులతో మాట్లాడుతున్న కమిషనర్ వాకడే

హనుమకొండ, ఫిబ్రవరి 11: ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు సహకారం అందిస్తామని బల్ది యా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నా రు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా హను మకొండ సుబేదారి ఫారెస్ట్ ఆఫీసు ప్రాంతంలో మెప్మా సహకారంతో ఏర్పాటు చేసిన లహరి చపాతి మేకింగ్ యూనిట్‌ను కమిషనర్ మంగళవారం తనిఖీ చేశారు. యూనిట్ నిర్వహణ తీరును సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఓం శ్రీ భద్రకాళి గ్రూపు సభ్యురాళ్ల విన్నపం మేరకు చపాతీ తయారీ యూనిట్ ఏర్పాటుకు మెప్మా నుంచి ఆర్థిక సహాయం అందజేశామన్నారు. వినియోగదారు ల అవసరాల దృష్ట్యా యూనిట్ విస్తరించాలనుకొంటే అందుకు కావాల్సిన ఆర్థిక సహాయం బల్దియా అంది స్తుందని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పా టుకు ముందుకు వచ్చే ఔత్సాహిక ఎస్‌హెచ్‌జీలను ప్రోత్సహిస్తూ సబ్సిడీలు దక్కేలా రుణాలు అందజేస్తూ సహకరించనున్నట్లు కమిషనర్ తెలిపారు. కార్యక్ర మంలో డిప్యూటీ కమిషనర్ రాజేశ్వర్, టీఎంసీ రమేశ్, కమ్యూనిటీ ఆర్గనైజర్ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

పన్నుల వసూళ్లలో పురోగతి ఉండాలి

పన్నుల వసూళ్లలో పురోగతి సాధించాలని కమిషన ర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. మంగళవారం హనుమకొండ నక్కలగుట్ట బల్దియా సర్కిల్ కార్యాల యం లోని సీఎస్‌సీ సెంటర్, ఈ-సేవా కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రోజువారీగా పన్నుల వసూళ్ల తీరును సిబ్బందిని అడిగి తెలుసుకొని, పన్ను వసూళ్ల నమోదు రిజిస్టర్‌ను పరిశీలిం చారు. ఈ సందర్భంగా కమి షనర్ మాట్లాడుతూ పన్నుల వసూళ్లలోవేగం పెంచి నిర్దిష్ట లక్ష్యం చేరుకోవాలన్నారు. అలాగే వినియోగదారులకు పన్ను చెల్లింపు రసీదు అందజేయాలని, ఇందుకోసం ప్రింటర్ ఏర్పాటు చేసుకోవడంతోపాటు రిజిస్టర్‌లో నమోదు తప్పనిసరి అన్నారు. నెలవారీ వసూళ్ల రికార్డు నిర్వహించాలన్నారు. ప్రజల అవగాహన కోసం పన్ను లు చెల్లించాలని ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను కమిషనర్ పరిశీలించారు. డిప్యూటీ కమిషనర్ రవీందర్ ఉన్నారు.

నేటి నుంచి కేసీఆర్ క్రికెట్ కప్ టోర్నీ

ప్రారంభించనున్న బండా ప్రకాశ్, వినయ్‌భాస్కర్

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 11: ఈనెల 17న బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదినా న్ని పురస్కరించుకొని కేసీఆర్ క్రికెట్ కప్ టోర్నీని నిర్వహిస్తు న్నారు. బుధవారం సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానంలో జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్య క్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ హాజరు కానున్నారు.

అమ్మవారిపేటలో జాతర ఏర్పాట్లు పూర్తి

మడికొండ, ఫిబ్రవరి 11: గ్రేటర్ 44వ డివిజన్ అమ్మవా రి పే టలో సమ్మక్క, సారలమ్మ మినీ జాతరకు బల్దియా ఏర్పాట్లు పూర్తి చేసింది. అమ్మవార్లను దర్శించుకునేందుకు వచ్చే భక్తుల సౌకర్యార్థం తాగునీటి వసతి కల్పించడంతో పాటు గద్దెల చుట్టూ శుభ్రం చేయించింది. కాగా జాతర కోసం చేపడుతున్న పనులను బల్దియా అధికారులు, పోలీస్ సిబ్బంది పరిశీలించారు.

ఎంబీఏ, ఎంసీఏ, పీజీ పరీక్షలు వాయిదా

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 11: బ్యాంకులు, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ కానిస్టేబుల్, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, ఇతర పోటీ పరీక్షల నేపథ్యంలో ఈనెల 17 నుంచి జర గాల్సిన కేయూ ఎంబీఏ, ఎంసీఏ మొదటి సెమిస్టర్, ఈనెల 20 నుంచి జరగాల్సిన పీజీ మొదటి సెమిస్టర్ పరీక్షలు వా యిదా వేస్తున్నట్లు పరీక్షల నియంత్ర ణాధికారి కట్ల రాజేంద ర్, అదనపు పరీక్షల నియంత్రణాధికారులు సౌజన్య, అసిం ఇక్బాల్ ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి ఈ పరీక్షలు మార్చి మొదటివారంలో నిర్వ హించనున్నట్లు పేర్కొన్నారు.

నూతన సంచాలకులుగా సురేశ్‌లాల్

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 11: కాకతీయ విశ్వవి ద్యాలయంలోని దూరవిద్యా కేంద్రం నూతన సంచాలకు లుగా సురేశ్‌లాల్ మంగళవారం ప్రొఫెసర్ రామచంద్రం నుంచి బాధ్యతలు స్వీకరించారు. కేయూ పరిపాలన అధికా రులు, అధ్యాపకులు, నాన్ టీచింగ్ ఉద్యోగులు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, ఉద్యోగులు ఆయనకు పుష్పగుచ్ఛం అంద జేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

బీఆర్ఎస్ గ్రామ నూతన కమిటీ ఎన్నిక

రాయపర్తి, ఫిబ్రవరి 11: మండలంలోని జేతు రాంతండాలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ము నావత్ నర్సింహానాయక్ ఆధ్వర్యంలో మంగళవా రం గ్రామ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎ న్నుకున్నారు. అధ్యక్షుడిగా నేతావత్ మన్సూర్‌నా యక్ (రావులతండా), ఉపాధ్యక్షుడిగా గుగులోత్ భోజ్యానాయక్(జేతురాంతండా) ప్రధాన కార్యద ర్శిగా నేతావత్ శ్రీనివాస్(విద్యానగర్‌తండా), స భ్యులుగా జాటోత్ అనిల్‌నాయక్, నేతావత్ శ్రీధ ర్, నర్సింహ, సంతోష్, రమేశ్, రవి, మురళి, బా లూనాయక్, మోతీలాల్, శ్రీను, భీమ్లానాయక్, ప్రవీణ్, మొగిలి ఎన్నికయ్యారు. అనంతరం నూ తన కమిటీ సభ్యులు బీఆర్ఎస్ మండల ఎన్నికల ఇన్‌చార్జి గుడిపూడి గోపాల్‌రావు, మండల నాయ కులు జినుగు అనిమిరెడ్డి, రంగు కుమార్, పూస మధు, భూక్యా సురేందర్‌రాథోడ్‌తో కలిసి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును మర్యాదపూ ర్వకంగా కలిశారు.

దుర్గమ్మ ఉత్సవాలకు ఆహ్వానం

మండలంలోని మైలారంలో ఈ నెల 13, 14వ తేదీల్లో నిర్వహించనున్న దుర్గమ్మ, మారెమ్మ ఉత్స వాలకు హాజరు కావాలని కోరుతూ ఉత్సవ కమిటీ ప్రతినిధులు మంగళవారం ఎర్రబెల్లిని పర్వతగిరి లోని ఆయన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందించారు. మంత్రిని కలిసిన వారిలో మండల నాయకులు రంగు కుమార్, లేతాకుల రంగారెడ్డి, లేతాకుల సుధాకర్‌రెడ్డి, బైరు యాకన్న, బాద రవి, గాడిపల్లి రాములు, చిర్ర దర్గయ్య, గాడిపల్లి మల్లేశ్, లింగాల కొమురయ్య, గాడిపల్లి రాజు తదితరులు ఉన్నారు.

నూతన కమిటీతో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

ముసాయిదా ఓటరు జాబితా విడుదల

ఖిలావరంగల్, ఫిబ్రవరి 11: వరంగల్ జిల్లాలో ఓటరు ముసాయిదా జాబితాను జడ్పీ సీఈవో రాంరెడ్డి విడుదల చేశారు. జిల్లాలోని 11 మండలాల్లో జడ్పీటీసీ/ఎంపీపీలు 11, ఎంపీటీసీలు 130 స్థానాల్లో మొత్తం 3,85,163 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 1,89,070 మంది పురుషులు, 1,96,083 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. అలాగే, చెన్నారావుపేటలో 55 పోలింగ్ కేంద్రాలు, దుగ్గొండిలో 65, గీసుగొండలో 48, ఖానాపురం 48, నర్సంపేటలో 36, నల్లబెల్లిలో 53, నెక్కొండలో 81, పర్వతగిరిలో 69, రాయపర్తిలో 78, సంగెంలో 66, వర్ధన్నపేటలో 47 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ నెల 13 వరకు అభ్యంతరాల స్వీకరణ, 14న పరిష్కారం, 15న తుది జాబితా విడుదల చేయనున్నారు.

23 నుంచి తెలుగు భాషా ఆహ్వాన నాటక పోటీలు

నాలుగు రోజులపాటు రాష్ట్రస్థాయి సాంస్కృతికోత్సవాలు

పోచమ్మమైదాన్, ఫిబ్రవరి 11: సహృదయ సాంస్కృతిక సంస్థ వరంగల్ ఆధ్వ ర్యంలో రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, రాష్ట్ర చలనచిత్ర డెవలప్‌మెంట్ కార్పొ రేషన్ లిమిటెట్ సహకారంతో ఈ నెల 23 నుంచి 26 వరకు తెలుగు భాషా ఆహ్వాన నాటక పోటీలు-2025 నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్షుడు గిరిజా మనోహర్‌బాబు, ప్రధాన కార్యదర్శి కుందావజ్జుల కృష్ణమూర్తి తెలిపారు. హను మకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో నాలుగు రోజుల పాటు సాంస్కృతికోత్సవాలు జరగనున్నట్లు పేర్కొన్నారు. 23న విశ్వశాంతి కల్చరల్ అసోసియేషన్ హైదరాబాద్ తరపున స్వేచ్ఛ నాటిక, మహతి క్రియేషన్స్ హైదరా బాద్ ఆధ్వర్యంలో ఉక్కు సంకెళ్లు, 24న అమరావతి ఆర్ట్స్ గుంటూరు ఆధ్వ ర్యంలో చిగురు మేఘం, కాకినాడ సాయి కార్తీ క్రియేషన్స్ ఆధ్వర్యంలో ఎడా రిలో వానచినుకు, 25న ఏలూరు హేలాపురి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో సారీ రాంగ్ నంబర్, హైదరాబా ద్ కళాంజలి ఆధ్వర్యంలో వీడేం మగా డండి బాబు నాటిక, 26న కొలకలూరు శ్రీసాయి ఆర్ట్స్ ఆధ్వర్యంలో జనరల్ బోగీలు, వీరన్నపాలెం కళానికేతన్ ఆధ్వ ర్యంలో రుతువు లేని కాలం నాటిక ప్రదర్శనలు ఉంటాయని వివరించారు. ఈ సందర్భంగా ప్రముఖ కూచిపూడి నృత్య కళాకారిణి హిమాన్సీ చౌదరికి రంగస్థల పురస్కారం అందజేస్తామని, మహ శివరాత్రి సందర్భంగా హిమాన్సీ శిష్య బృందంతోపాటు ఓరుగల్లు శారదా మండలి తరపున చల్ చల్ గుర్రం హాస్య నాటిక ప్రదర్శిస్తారని, ప్రేక్షకులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

రైల్వే స్టేషన్‌లో భారీగా గంజాయి పట్టివేత

ఇద్దరు వ్యక్తుల అరెస్ట్.. పరారీలో మరొకరు

పట్టుబడిన నిందితులు

కాజీపేట, ఫిబ్రవరి 11: కాజీపేట రైల్వే స్టేష న్‌లో జీఆర్పీ పోలీసులు మంగళ వారం తనిఖీ చేసి 15.2 కిలోల గంజాయిని స్వాధీనం చేసు కుని, ఇద్దరిని అరెస్ట్ చేశారు. జీఆర్పీ సీఐ రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్సై నాగరాజు సిబ్బందితో రెండో నంబర్ ప్లాట్ ఫాంపై తనిఖీలు చేస్తుండగా రెండు బ్యాగులతో ఇద్దరు అనుమానాస్పదంగా కనిపించారు. బ్యా గులను తెరిచి చూడగా ఐదు ప్యాకెట్లలో 15.2 కిలోల ఎండు గంజాయి బయటపడింది. ఇద్ద రు వ్యక్తులను అదుపులోకి తీసుకుని జీఆర్పీ స్టేషన్‌కు తరలించి విచారించారు. ముంబై చంబూర్‌కు చెందిన సురేశ్(42), సెంట్రల్ ఢిల్లీ పటేల్ నగర్‌కు చెందిన పుఖారాజ్ మహ వార్(48), రాజస్థాన్‌కు చెందిన త్రిలోక్‌నాథ్ కలిసి రాజమండ్రి పరిసర ప్రాంతంలో గంజాయిని కొనుగోలు చేశారు. ముగ్గురు కలిసి ముంబై చంబూర్ వెళ్లేందుకు కోణార్క్ ఎక్స్‌ప్రెస్ ఎక్కారు. రైలులో పోలీ సులు తనిఖీలు చేపట్టడంతో కాజీపేట రైల్వే స్టేషన్‌లో దిగి ప్లాట్‌ఫాంపై ఉండడం తో జీఆర్పీ పోలీసుల తనిఖీల్లో ఇద్దరు పట్టుబడగా, మరో వ్యక్తి పరారైనట్లు సీఐ వివరించారు. పట్టుబడిన బ్యాగుల్లో రూ. 3,80,000 విలువైన గంజాయి దొరి కిందన్నారు. సురేశ్, పుఖారాజ్ మహావార్‌పై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

గుండెపోటుతో బాలుడి మృతి



విజయ్‌సూర్య(ఫైల్)

గీసుగొండ, ఫిబ్రవరి 11: గుండెపోటుతో బాలుడు మృతి చెందిన ఘటన గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారంలో జరిగింది. గ్రామానికి చెందిన మడిత్తిల్ బాచి- కల్యాణి దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. పిల్లలు గ్రామంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో చదువుతున్నాడు. ఇందులో విజయ్‌సూర్య(6) ఎల్‌కేజీ చదువుతున్నాడు. మంగ ళవారం పాఠశాలకు వెళ్లిన బాలుడు మధ్యాహ్న భోజనం చేసిన తర్వాత తోటి స్నేహితులతో ఆడు కుంటూ హఠాత్తుగా కుప్పకూలాడు. గమనించిన ఉపాధ్యాయులు వెంటనే అంబులెన్స్‌లో ప్రైవేటు దవాఖాన కు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో బాలుడి తల్లిదండ్రు లు వరంగల్ ఎంజీఎం దవాఖానకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందాడు. కాగా, బాలుడి గుండెకు రంధ్రం ఉందని, అందువల్లే గుండెపోటు తో చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.